మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

భూత్పూర్‌లో ఆగని ఇసుక దందా

- భూములు,కొండల్ని కొల్లగొడుతున్న ఇసుకాసురులు
- అడుగంటుతోన్న భూగర్భజలాలు.. ఆవేదనలో రైతులు
- రేయింబవళ్లు ఇసుకను తోడుతున్న భూకాసురులు
- భూత్పూర్‌లో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా

పిల్టర్ ఇసుకను కడుగుతున్న దృశ్యం

జేసీబీ ద్వారా ఇసుకను తోడుతున్న దృశ్యం

భూత్పూర్,ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఇసుక అక్రమ దందా మూడు పూవులు ఆరుకాయలుగా సాగుతోంది.భూబకాసురులు కొండలు,గుట్టలు,భూముల్ని పిండి చేస్తూ,మట్టిని కడిగి ఫిల్టర్ చేస్తూ ఇసుకను విక్రయిస్తూ లక్షలు గడిస్తున్నారు.పొలాలు, వాగులు,వంకల వద్ద తాత్కాలిక ఫిల్టర్లనేర్పాటు చేసుకుని రాత్రిళ్లు మట్టిని కడుగుతూ నీళ్లుకారే మట్టి ఇసుకను ఫిల్టర్ ఇసుకంటూ ట్రాక్టర్లు,టిప్పర్లు,బెంజి వాహనాలలో రాత్రికి రాత్రే ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాల అవసరాలను ఆసరాగా చేసుకుని ఇసుకాసురులు ట్రాక్టర్ ఇసుకను రు.4వేల నుంచి రు.5వేలు,టిప్పర్ ఇసుకను రు.25వేల నుంచి రు.30వేలు,బెంజి బండికి రు.35వేల నుంచి రు.40వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ లక్షలు గడిస్తున్నారని తెలుస్తోంది.కొందరధికారులు,ప్రజాప్రతినిధుల అండదండలు చూసుకుని ఇసుకాసురులు రెచ్చిపోతూ తమ అక్రమ దందాకు తెరలేపుతున్నారన్న విమర్శలు స్థానికుల నుంచి బాహాటంగా వివవస్తున్నాయి.ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పేరిట అనుమతులకు మించిన ట్రిప్పులను కొడుతూ స్వప్రయోజనాల కోసం లాభాల బాట పడుతున్నారన్న విమర్శలు లేకపోలేవు.ప్రభుత్వం అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్టను వేసేందుకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే ఇసుకను పంపిణీ చేస్తున్నప్పటికీ కొందరక్రమార్కులు, భూబకాసురులైన ఇసుకాసురులు అక్రమార్జనకు తెరలేపుతూ అక్రమ దందాకు పాల్పడుతున్నారని తెలిసింది.ఇసుక అక్రమ దందాను అరికట్టాల్సిన పోలీసులు,రెవెన్యూ,మైనింగ్ అధికారులు కొందరు కళ్లున్న కబోదుల్లా మారి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారనే విమర్శలు స్థానికులు,ప్రజలు,నాయకుల నుంచి బాహాటంగానే వినవస్తున్నాయి.పోలీస్‌శాఖ,రెవెన్యూశాఖల అధికారులు మౌనం వహిస్తూ తమకేమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేవు.భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో ఇసుక అక్రమ దందా కుటీర పరిశ్రమను తలపిస్తోందని పలువురు పెదవి విరుస్తున్నారు.తండాలు,శివారు గ్రామాలు, పల్లెటూళ్లల్లో ఇసుక దందా మూడు పూవులు ఆరుకాయలుగా సాగుతోంది.కొన్ని గ్రామాలు,తండాలైతే ఇసుక దందాను కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేసుకున్నారని,వాగులు,వంకల్ని తోడేస్తూ పొలాల గట్ల వద్ద కృత్రిమ ఇసుక ఫిల్టర్లు ఎక్కడపడితే ఇందు గలడందులేదని సందేహం వలదన్నట్లు ఎక్కడ చూసినా భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ ఏరియాలోని ఒకటోవార్డు నల్లగుట్ట,పోతుగుట్ట,రాందాస్ తండాల ఏరియాల్లోని వాగులు వంకలు,చెరువు కాల్వల దారిపొడవునా ఇసుక ఫిల్టర్లు దర్శనమిస్తుండగా,కప్పెట, పాతమొల్గర, అమిస్తాపూర్,కరివెన,కొత్తూరు,తాటిసర్తి,మద్దిగట్ల,భూత్పూర్, కొత్తూర్ తండా,ఎల్‌కె తండా,పెద్దతండా ఏరియాలలో ఇసుక ఫిల్లర్లు రీచ్‌లున్నట్లు స్థానికులు చెబుతున్నారు.కప్పెట, పాతమొల్గర,అమిస్తాపూర్‌లలో అధికంగా ఇసుక స్థావరాలు,ఫిల్టర్ రీచ్‌లు మెండుగా ఉన్నాయని ఇక్కడి ప్రజలు పేర్కొంటున్నారు.ఇక్కడి నుంచి పొరుగు మండలాలు,జిల్లాలకు ఇసుకను యథేచ్ఛగా అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.కొండలు,గుట్టలు,భూముల్ని,వాగులు,వంకల్ని కొల్లగొడుతుండడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయని ఆయా గ్రామాలు,తండాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ రవాణాలలో అంతమాత్రాన్న అమాయకుల ప్రాణాలు

ఇసుకను అక్రమంగా,దొంగచాటుగా రాత్రిళ్లు ఏమాత్రం అనుభవంలేని, లైసెన్స్‌లేని కొందరు యువకులు వాహనాలను తోలుతూ,వాహనాల్లో ఇసుకను హడావుడిగా తరలిస్తున్న తీసుకెడతూ అమాయకుల మీదకు వాహనాలను రయ్‌మని తీసుకెడుతూ,వారిని ఢీకొంటూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఏడాదిన్నర కాలంలో ఈ ఇసుక అక్రమ రవాణా వాహనాల ప్రమాదాలలో ముగ్గురమాయకులు తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడం ఈ ఆరోపణలను రుజువు చేస్తున్నాయి. ఇసుక అక్రమరవాణాదారులు తమ స్వప్రయోజనాలు, స్వలాభాల కోసం లక్షలనార్జించేందుకు అమాయకుల ప్రాణాల్ని పొట్టన పెట్టుకుంటున్నారని రూఢీ -మిగతా4లో..

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన

వైద్య సేవలు అందించాలి

- వైద్యులు, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యల పరిష్కారానికి కృషి గద్వాల జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

గద్వాల ఏప్రిల్ 15,ప్రభాతవార్త: గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కమిటీ సభ్యులు,వైద్యాధికారులు కలిసికట్టుగా కృషిచేయాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బందిని నిబంధనల ప్రకారం నియమించేందుకు ముందుకెళ్లాలన్నారు. ఆసుపత్రిలో ఆయా విభాగాల వారీగా అవసరమైన పరికరాలు, ఇతర వసతులకల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు.ఆసుపత్రి నిధులను ప్రాధాన్య క్రమంలో వినియోగించాలని సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మెప్మాకు సంబంధించిన అర్బన్ సెల్టర్ హోమ్ నిర్మాణానికి గతంలోనే రూ.కోటికిపైగా నిధులు మంజూరు కావడంతో తగిన స్థలంలో నిర్మించాలన్నారు. సదరన్ సర్టిఫికెట్స్ క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.గాంధీచౌక్ లోని పాత జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో వలు గదులు ఖాళీగా ఉండడంతో అక్కడికి ఆయుష్ ఆసుపత్రిని తరలించేందుకు ఆలోచించాలన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల నుంచి ఇప్పటికి చాలా మంది రోగులు మెరుగైన వైద్య సేవల కోసం కర్నూల్ వెళ్లాల్సి వస్తోందని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందించాలన్నారు. గద్వాల జనరల్ ఆస్పత్రిలో అన్ని శస్త్ర చికిత్సలు చేసేందుకు అవసరమైన వైద్యులు, యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచాల్సి ఉందన్నారు. గర్భిణీలు ప్రసవాల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే సిజేరియన్లు - మిగతా4లో..

ఆటో డ్రైవర్లకు ఉచిత

కంటి పరీక్షలు

ప్రజల ప్రాణ రక్షణకు రోడ్డు భద్రతా నియమాలు

అత్యంత ముఖ్యం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నాగవరం రవాణా శాఖ కార్యాలయం (ఆర్‌టిఓ)లో ఆటో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికా ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు రోడ్డు నియమాల అమలు అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిటీఓ మానస, సంబంధిత అధికారులు, రవాణా శాఖ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వారసత్వ కట్టడాలకు అంతర్జాతీయ హంగులు

- దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యాటక అభివృద్ధి
- ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీతో కలిసి చార్మినార్, చౌమొహల్లా ప్యాలస్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్,ఏప్రిల్15,ప్రభాతవార్త : చారిత్రక కట్టడాలు,వారసత్వ సంపదను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావుతో కలిసి ఆయన చార్మినార్, చౌమొహల్లా ప్యాలస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా చార్మినార్ తో పాటు పరిసర ప్రాంతాల్లో కలియ తిరుగుతూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. చారిత్రక కట్టడాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా మచిలీ కమాన్ పునరుద్ధరణ కోసం ఇప్పటికే కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (క్యూక్యూఎస్‌ఏ) రూ. 3.64 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు సంబంధించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే షేర్ ఇ బాతీల్ కమాన్ రినోవేషన్ పనులను కూడా తక్షణమే చేపట్టాలని, చార్మినార్ వద్ద ఉన్న ఫౌంటైన్‌ను పర్యాటకులను ఆకర్షించేలా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన నూతన పర్యాటక విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు జూపల్లి తెలిపారు. ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అటు ఆదాయం, ఇటు స్థానికులకు ఉపాధి పెరుగుతుందని చెప్పారు. నగర వారసత్వ సంపదపై ప్రత్యేక దృష్టి హైదరాబాద్ నగరాన్ని పర్యాటక పరంగా ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటకుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి, నగర వారసత్వ సంపదను కాపాడుతూనే ఆధునిక హంగులు అద్దుతామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

అక్రమ రవాణాపై కఠిన చర్యలు: కలెక్టర్ ప్రతీక్ జైన్

భూగర్భ జల వనరులపై రూపొందించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విడుదల చేస్తున్న దృశ్యం

నారాయణపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా జిల్లాలో ఇసుక రవాణా పూర్తిగా నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. గుర్తించిన ఇసుకరీచ్‌లతోపాటు రెవెన్యూ, వాటర్ షెడ్ పరిధిలోని చెక్‌డ్యామ్‌ల వద్దనుంచి ఇసుక తరలింపుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఆయన పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ - మిగతా4లో..

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణం పనులను

వేగంగా పూర్తి చేయాలి

అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, ఏప్రిల్,15 ప్రభాతవార్త: అచ్చంపేట పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియం అదనపు నిర్మాణం పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధి ద్వారా యువతకు మెరుగైన క్రీడా వసతులు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే, నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా వేగవంతం చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పనులు ఉండాలని, ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధితో అచ్చంపేట పట్టణానికి క్రీడా రంగంలో కొత్త ఊపిరి అందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపాలిటీ కమిషనర్ మురళి, గోపాల్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టౌన్ అధ్యక్షుడు ఎస్‌కే ఖాదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెల కాపరిపై

చిరుత దాడి

తృటిలో తప్పిన పెనుప్రమాదం

లింగాల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ శివారులోలో గొర్రెల కాపరిపై చిరుత పులి దాడి ఘటన కలకలం రేపగా తృటిలో అతను గాయాలతో తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళ్లితే పానగల్ మండలం జమ్మాపూర్ గ్రామానికి చెందిన వీరయ్య లింగాల మండలం చెన్నంపల్లి గ్రామ సమీపంలో గొర్రెలను మేపుతూ మంగళవారం రాత్రి అక్కడే ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆకస్మాత్తుగా నల్లమల అడవిలో నుంచి వచ్చిన చిరుత పులి గొర్రెల మందపై దాడి చేయడంతో పాటు గొర్రెల కాపరి వీరయ్యపై కూడా దాడి చేసింది. ఈ ఘటనలో అతనికి తల, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలు అయ్యాయి. తాను గట్టిగా అరవడంతో చిరుత అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు బాధితుడు వీరయ్య తెలిపాడు. గాయపడిన వీరయ్యను గ్రామస్తులు వెంటనే లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నల్లమల అడవికి సమీపంలోని చెన్నంపల్లి గ్రామ శివారులో చిరుత సంచారం నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

చిరుత దాడిలో గాయపడ్డ గొర్రెల కాపరి వీరయ్య

వరి కొనుగోలు కేంద్రాన్ని నాయకులతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రైతు సంక్షేమమే

ప్రభుత్వ ధ్యేయం...

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ అందజేత

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర,ఏప్రిల్15 ప్రభాతవార్త: రైతులు తమ పంటను దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి, ధాన్యం కొనుగోలు చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాలో పడతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాల్ కు రూ.2389 సాధారణ రకం క్వింటాల్ కు రూ. 2350 మద్దతు ధర ఇస్తామన్నారు. సన్న రకం ధాన్యం క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. రైతులెవ్వరు ఇబ్బందులు పడవద్దని ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని గన్ని బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా జిఎంఆర్ పేర్కొన్నారు. అనంతరం కౌకుంట్ల మండలంకు చెందిన 18 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇళ్లకు - మిగతా4లో..

శ్రీ కురుమూర్తి గుట్ట వద్ద

ఆత్మహత్యల కలకలం

చిన్నచింతకుంట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : మండలంలోని శ్రీ కురుమూర్తి స్వామి గుట్ట వద్ద బుధవారం ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్యల కలకలం రేగింది. ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం నారాయణపేట జిల్లా మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కెంగూరి శ్రావణి అలియాస్ అరుణ (26) ఈనెల 13న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బుధవారం శ్రీ కురుమూర్తి దేవస్థానం దగ్గర అనుమానాస్పదంగా మహిళా మృతదేహంతో కనిపించడంతో ఆధార్ కార్డు ఆధారంగా బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అనుమానాస్పదంగా మహిళ మృతదేహం పడి ఉంది. ఈ మృతురాలికి భర్త,ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. మహిళ మృతదేహం వద్ద అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో స్పృహ కోల్పోయి ఉండడంతో వెంటనే 108 అంబులెన్సు లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రవీణ్ అదృశ్యమైన దానిపై మరికల్ పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతురాలి తల్లి కెంగూరి నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక రాగానే పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన తెలిపారు.

ఎస్ఓ సస్పెండ్

విధుల పట్ల నిరక్ష్యం వహించిన ముగ్గురిపై చర్యలు

మహమ్మదాబాద్‌లోని గండీడ్

కెజిబివిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

కెజిబివి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

పొలెన్ చెరువు దెబ్బతినేలా చేశారు

అక్రమ తవ్వకాలను పరిశీలించిన సర్పంచ్, నాయకులు

ఉప్పునుంతల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : తమ పొలంలో నేను చేపల చెరువు కోసం తవ్వకాలు చేస్తే తప్పేంటి అని రైతు పెద్ది రెడ్డి బూషి రెడ్డి ప్రశ్నించగా, చెరువు శిఖం లో అక్రమంగా త్రవ్వకాలు జరిపితే పొలెను చెరువుకు ముప్పు వాటిల్లుతుందని గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి తోపాటు పలువురు నాయకులు, మత్స్యకారులు సూచించారు. చేపల చెరువు కోసం అక్రమంగా తవ్వకాలు జరుపడం సరికాదని వారు అన్నారు. సంబంధిత శాఖ అధికారులు వచ్చినంత వరకు తవ్వకాలు నిలిపివేయాలని తవ్వకాలు జరిపిన రైతు పెద్దిరెడ్డి బుషిరెడ్డి కి సూచించినట్లు సర్పంచు శ్రీనివాసులు వివరించారు. పొలెన్ చెరువులో జరిపిన అక్రమ తవ్వకాలను పరిశీలించిన వారిలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి, మెడమెని భాస్కర్, తిక్కల బాల్ రాం, తదితరులు ఉన్నారు.

పొలెన్ చెరువులో జరిపిన అక్రమ తవ్వకాలను పరిశీలించిన సర్పంచ్, నాయకులు

నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

శ్రీరంగాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ప్రజాపాలన ప్రగతి ప్రణాళి మండల స్థా యి కార్యక్రమం గురువారం శ్రీరంగాపూర్ రైతు వేదికలో ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని ఎంపీడీవో రవి నారాయణ తెలి పారు. ఈకార్యక్రమం ద్వారా ప్రభుత్వము అమలు చేస్తున్న, చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు,స్థితిని తెలుపుట గ్రామీణ స్థాయి లో ప్రణాళికను బలోపేతం చేయుట, ప్రజాపాలన కార్యక్రమంలో అన్ని వర్గాల భాగ స్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నదని అందువల్ల మండల ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు, మండల స్థాయి అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, మండల మహిళా సమైక్య సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు, తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరంగాపూర్ ఎంపీడీవో రవి నారాయణ తెలియజేయడం జరిగింది.

ఎంపీడీవో రవి నారాయణ

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో పూర్తిస్థాయిలో వసతులు

గద్వాల ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 2026.2027 విద్యా సంవత్సరంనుంచి తెలంగాణ పబ్లిక్‌స్కూల్స్ ను ఏర్పాటుచేస్తుండడంతో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తుండడంతో గద్వాల మండలం కాకులారం గ్రామ జడ్పీహెచ్ఎస్ లో భవన నిర్మాణానికి బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతానికి ఇక్కడ సుమారు 130 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో సుమారు 1500 మంది విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాల విస్తరణ అవసరమని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇక్కడ 5 ఎకరాల స్థలం ఉండడంతో పెద్ద డైనింగ్ హాల్ నిర్మాణం, క్రీడా మైదానం ఏర్పాటు, అలాగే ఇంటర్మీడియట్ (11, 12 తరగతులు) కోసం అదనపు తరగతి గదుల నిర్మాణం అవసరమని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల శ్రేయస్సు కోసం సైన్స్ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ (40-60 మంది సామర్థ్యంతో), మరియు లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటికే మంజూరైన 24 తరగతి గదుల నిర్మాణం (గ్రౌండ్ ఫ్లోర్ 12, ఫస్ట్ ఫ్లోర్ 12) పనులపై సమీక్ష నిర్వహించగా, మిగిలిన పనులు పూర్తి చేయడానికి అదనపు నిధులు అవసరమని గుర్తించారు. ఈ మేరకు ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. అదనంగా శిక్షకుల నియామకం, క్యాంపస్ అభివృద్ధి కోసం ఫెన్సింగ్, బౌండరీ వాల్, అంతర్గత రోడ్ల నిర్మాణం వంటి అంశాలు కూడా చర్చించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయి విద్యా, వసతి, క్రీడా సదుపాయాలతో కూడిన క్యాంపస్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పాఠశాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో డీఈవో విజయలక్ష్మి, ఈడబ్ల్యుఐడిసి డిఈ ఇక్బాల్ హుస్సేన్, ఏఈ మోహన్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి మైఖేల్, తదితరులున్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు..

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి :సర్పంచ్ ఆఫ్రీన్ బేగం

మదనాపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రామన్ పాడ్ సర్పంచ్ ఆఫ్రీన్ బేగం అంజద్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రామన్ పాడ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండవేడిమి పడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు, తరచూ నీరు తాగాలని,ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తీవ్రమైన వేసవి వేడి కారణంగా శరీరంలో నీరసం,డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా, వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కూలీలకు సూచించారు. ఈ చర్యతో ఉపాధి కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్న సర్పంచ్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ యాదవ్, ఉపసర్పంచ్ రాధ, ఆశా కార్యకర్త చెన్నమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నూసూరత్ బేగం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఓఆర్ఎస్ ప్యాకెటు అందజేస్తున్న సర్పంచ్

మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

గద్వాల ఏప్రిల్ 15,ప్రభాతవార్త: గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామసర్పంచ్ రాములమ్మ అధ్యక్షతన ఎంతో వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పెద్దసంఖ్యలో హాజరై ఇంటర్‌లో ఉన్నత మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ , విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కూడా చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశి సత్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో విద్యపై అవగాహన పెరిగి, మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యమ్మ, రాముడు, మాజీ ఎంపీటీసి శ్రీనివాస్ గౌడ్, బి.నాగరాజు, డి.కె.గోవిందు, రాముడు, బొట్టు ఆంజనేయులు, సింగారం ఆంజనేయులు, డీలర్ హనుమంతు , డీలర్ ఖజా గ్రామ ప్రజలు పెద్ద ఎతున పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న సర్పంచ్

ఉపాధి కూలీలచే పిల్లి గుండ్ల మార్గం పనులు

ఉప్పునుంతల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : మండలంలోని అయ్యావారిపల్లిలోని వీరాంజనేయ గుడి నుంచి పిరట్వాన్ పల్లి వరకు వెళ్లే మార్గంలో ఉపాధి హామీ కూలీలచే పిచ్చి మొక్కలు తొలగించారు. పెద్ద అయ్యవారిపల్లి నుంచి పిరట్వాన్ పల్లి గ్రామానికి వెళ్ళడానికి రోడ్డు మార్గం ఏర్పడితే రెండు గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఏర్పడుతుందని అయ్యవారి పల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఈ మార్గం గుండా రాకపోకలు ఆగిపోయాయని, పిల్లి గుండు బాట సౌకర్యం ఏర్పాటు చేసిన వెంటనే రెండు గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. పిల్లి గుండు బాట పనులు ప్రారంభించిన వారిలో గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జైపాల్ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్కీ రాం, సీనియర్ మేట్ సైదులు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మక్తల్ బస్టాండ్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

కల్పించిన అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎస్ఐ సురేష్ గౌడ్

మక్తల్ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మక్తల్ బస్టాండ్ పరిసర ప్రాంతాల లో ప్రయాణికులకు వివిధ గ్రామాల ప్రాంతాల ప్రయాణికులకు అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ చర్యలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మక్తల్ ఫైర్ స్టేషన్ ఎస్ఐ నరేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అతి చిన్న నిపురవ్వను నిర్లక్ష్యం చేసిన అది ఘోరమైన ప్రమాదం కలిగించవచ్చు అన్నారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చని అంతేకాకుండా దేశ సంపద ధ్వంసం కావచ్చని అందుకే అగ్ని విషయం లో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండటం పనికి రాదని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తమ అగ్నిమాపకశాఖ 24 గంటలు ప్రజలకు సేవలు అందించేందుకు సన్నద్ధంగా ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో ప్రాణనష్టం జరగకుండా కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎక్కడ ఏ సమయంలో అగ్నిప్రమాదం జరిగినా తమకు సమాచారం అందించాల్సిందిగా ఆయన ప్రజలకు సూచించారు. స్కూల్స్, షాపింగ్ మాల్స్, హాస్పిటల్ వంటి ప్రాంతాల్లో ఆర్సీసీ లేదా కాంక్రీట్ శ్లాబులు మాత్రమే పైకప్పుగా వాడాలన్నారు. తద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎఫ్ఎఫ్ టిబి. అనంతయ్య ,ఎఫ్ఎఫ్ టి.సి అశోక్,ఎఫ్ఎఫ్ లు నర్సి ములు ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ చర్యలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అటవీ గ్రామాల తరలింపు స్వచ్ఛందమే

ఎవరినీ బలవంతం చేయడం లేదు : డిఎఫ్ఓ,రేవంత్ చంద్ర

అచ్చంపేట,ఏప్రిల్,15 ప్రభాతవార్త: అటవి గ్రామాల తరలింపు స్వచ్ఛందమే అని ఎవరిని బలవంతంగా పంపడంలేదని డీఎఫ్ఓ రేవంత్ చంద్ర అన్నారు. బుధవారం పట్టణంలో డిఎఫ్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయినా మాట్లాడారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియాలోని గ్రామాల తరలింపుపై వస్తున్న ఆరోపణలపై అవాస్తవమని డీఎఫ్ఓ రేవంత్ చంద్ర స్పష్టతనిచ్చారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియ అని, గ్రామసభల తీర్మానం ప్రకారం ప్రజల అంగీకారంతోనే రీలోకేషన్ చేపడుతున్నామ ని ఆయన తెలిపారు. (ఎన్,టి,సి,ఎ.)నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ మార్గదర్శకాల ప్రకారం ఫేజ్ 1 లో వెళ్లేవారికి 15 లక్షలు,ఫేజ్ 2 లో వెళ్లేవారికి భారీ పరిహారం వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఫ్యామిలీ యూనిట్‌కు 5 ఎకరాల వ్యవసాయ భూమి కేటాయింపు ఉంటుందన్నారు. నివాస గృహాలు కమ్యూనిటీ వసతుల కల్పన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన బాచారం సమీపంలోని అటవీ భూమిలో వీరికి పునరావాసం కల్పిస్తున్నారని తెలిపారు.



మాట్లాడుతున్న డీఎఫ్ఓ రేవంత్ చంద్ర

5 గ్రామాలపై దృష్టి: ప్రస్తుతం తాటిగుండాల, కొల్లాంపెంట, వటవర్ల పల్లి, సార్లపల్లి, కుడిచింతలబైలు గ్రామాల తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది. అడవిలో వన్య ప్రాణుల వల్ల పంట నష్టం జరగడం, పండించిన పంటను మార్కెట్‌కు తరలించడంలో ఇబ్బందులు ఉండటంతో ప్రజలే స్వచ్ఛందంగా తరలిపోవడానికి మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. బలవంతంగా ఎవరినీ ఖాళీ చేయించడం లేదని, అక్కడే ఉండాలనుకునే వారికి ఉన్న వసతులు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అయితే కోర్ ఏరియాలో కొత్త శాశ్వత నిర్మాణాలు చేపట్టాలంటే కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉంటాయని, అది సుదీర్ఘ ప్రక్రియ అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భద్రతే ప్రథమ కర్తవ్యం

రోడ్డు భద్రత విశేష చైతన్యం వనపర్తి డిఎస్పీ

గ్రామాల నుంచి పట్టణాల వరకు అవగాహన విస్తరణ

రాజీవ్ చౌరస్తాలో విద్యార్థులతో భద్రత ప్రతిజ్ఞ

వనపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : పిల్లల ప్రాణ భద్రత కాపాడటం మనందరి బాధ్యత ఒక్క చిన్న నిర్లక్ష్యం జీవితాంతం నష్టం కలిగిస్తుంది" అని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు వనపర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వనపర్తి డిఎస్పీ వనపర్తి సీఐ, రత్నం విద్యార్థులతో కలిసి మానవహారం విద్యార్థులు, పోలీసులు, వాలంటీర్లు కలిసి హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి ట్రాఫిక్ నియమాలపై చర్చించి, భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు లేఖలు రాస్తూ నాన్నా నాకు, అమ్మకు హెల్మెట్ కొనండి" అంటూ రోడ్డు భద్రతపై బాధ్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక చట్టం మాత్రమే కాదు అది మన జీవితానికి రక్షణ కవచం. పిల్లల కోసం మనం నియమాలు పాటిస్తేనే భవిష్యత్ సురక్షితం అవుతుంది. ప్రతి తల్లిదండ్రి, ప్రతి డ్రైవర్ బాధ్యతతో వ్యవహరించాలి. అరైవ్ అలైవ్ లక్ష్యం ప్రతి ఒక్కరూ సురక్షి తంగా ఇంటికి చేరుకోవడమని డిఎస్పీ స్పష్టం చేశారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సురక్షితంగా రోడ్డు దాటే విధానం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై బస్సుల్లో జాగ్రత్తలు పాఠశాలల వద్ద వేగ నియంత్రణ గురించి, మైనర్ల వాహన డ్రైవింగ్‌పై నిషేధం ట్రిపుల్ రైడింగ్‌పై చర్యలు అధికారులు డిఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, సుగంధ రత్నం, వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, చిన్నమ్మ థామస్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

పీఎం సంసద్ ఖేల్ మహోత్సవం ప్రారంభం

ఆరోగ్యకరమైన జీవనశైలి, నాయకత్వ

నైపుణ్యాలు క్రీడలతోనే సాధ్యం

రాష్ట్ర బిజెపి నాయకులు బి.కొండయ్య

కృష్ణ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని కృష్ణ మండల కేంద్రంలో రాష్ట్ర బిజెపి నాయకులు బి.కొండయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో నల్లె నరసప్ప, జయానంద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర బిజెపి నాయకులు బి.కొండయ్య మాట్లాడుతూ వారు ఫిట్ ఇండియా ఆరోగ్యవంతమైన భారతదేశమే లక్ష్యంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోది ప్రతి పార్లమెంట్ స్థాయిలో మండల స్థాయి నుండి నియోజకవర్గం, నియోజకవర్గం నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఈ క్రీడాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. సంసద్ ఖేల్ మహోత్సవం ద్వారా గ్రామీణ, పట్టణ స్థాయిలోని యువత విద్యార్థుల ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, క్రీడ రంగంలో ప్రోత్సహించడం వారిని జాతీయ వేదికలకు తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్యేశమని బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఎంపీ డీకే అరుణమ్మ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున యువత ఈ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఖబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, పోటీలు నిర్వహించి గెలుపొందిన జట్టుకు ప్రోత్సాహక బహుమతితో పాటు నియోజకవర్గం స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. కాగా మొదటి రోజు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మొదటి, రెండవ బహుమతి గుడెబల్లూర్ గ్రామ యువకులు గెలుపొందారు. కార్యక్రమంలో అతిథులుగా ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల విద్యాధికారి నిజమోద్దీన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్, విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి, ఉపాధ్యక్షులు కర్నె స్వామి, వాకిటి మల్లేష్ స్థానిక సర్పంచ్ సోలాపూర్ నాగేంద్రం, చేగుంట సర్పంచ్ సంజీవ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జి నారాయణ, జి.శ్రీనివాస్, జెగ్గిలి ఉసెనప్ప ప్రధాన కార్యదర్శులు డి.రాఘవేంద్ర, సచిన్ బట్, కరిమని తిమ్మప్ప, అశోక్ గౌడ్, రాఖేష్, పీడీ శ్రీవాణి పీఈటీ,రేణుక పిడి మీనాకుమారి, సౌమ్య, రఘు, భీమ్రెడ్డి, రవి స్థానిక నాయకులు నారాయణ బట్, డీకే కిష్టప్ప వివిధ గ్రామాల నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి నాయకులు బి.కొండయ్య

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కౌకుంట్ల మండలం, అప్పంపల్లి గ్రామంలో పుట్టు చీర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్ పారిజాత కృష్ణ కూతురు పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు కెబిఆర్ గౌడ్, కురవ రవి, కిష్టన్న, అప్పంపల్లి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

మే 3న నిర్వహించే రన్ కోసం రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న దృశ్యం

మే 3న పాలమూరు రన్

జడ్చర్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: జడ్చర్ల లోని డా. బి.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పాలమూరు రన్ పేరుతో వక్మతం నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల రన్నర్స్ తెలిపారు. బుధవారం డిగ్రీ కళాశాలలో రిజిస్ట్రేషన్‌లు నమోదు చేశారు. మే 3న నిర్వహించే రన్ లో 2 కిలోమీటర్లు,3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు మూడు విభాగాల్లో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రన్ లో పాల్గొనే యువత, క్రీడాకారులు, రన్నర్లు రూ.99 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరికి మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ తో పాటు టీ షర్ట్, మెడల్ అందజేయనున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా యువత చెడు, మత్తు పదార్థాలకు బానిస కావద్దని యువత శక్తిని తెలియజేసే విధంగా రన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ రన్‌లో పాల్గొని శక్తివంతమైన యువతను తయారు చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.

నేను మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం : ఎంపిడిఓ రేవత్ రెడ్డి

ఉప్పునుంతల,ఏప్రిల్15 ప్రభాతవార్త : నేడు గురువారం స్థానిక రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రేవత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతున్న ఈ సమావేశానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు,నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు.మండలంలోని అన్నిగ్రామపంచాయతీల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, పంచాయతీ కార్య దర్శులు విధిగా హాజరుకావాలని ఎంపిడిఓ రేవత్‌రెడ్డి తెలిపారు. మండ లస్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ రేవత్ రెడ్డి కోరారు.

డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

ఆత్మకూర్ ఏప్రిల్ 15, ప్రభాతవార్త; మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులు ఈనెల 15వతేదీ నుండి మే 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ విలేకరులకు తెలిపారు. 2025... 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందేందుకుగాను దోస్తు ద్వారా వచ్చేనెల 7వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఈ అవకాశాన్ని వనపర్తి జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంటర్ విద్యార్థినికి సన్మానం

ఇంటర్ విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

శ్రీరంగాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : తాటిపాముల గ్రామానికి చెందిన సుంకరి మేస్త్రీ నాగేంద్రం చిన్న కుమార్తె సుకన్య కల్వకుర్తి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్‌లో చదువుతుంది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ఇయర్ బైపిసి గ్రూపులో 440 మార్కులకు 433 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. తాటిపాముల గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించింది. ఈ సందర్భగా పాఠశాల హెచ్ఎం రామచంద్రయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని సన్మానించి అభినందించారు.

డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడారాదు

తప్పక హెల్మెట్ ధరించాలి

గద్వాల ఏప్రిల్ 15, ప్రభాతవార్త : వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడారాదనీ, తప్పక హెల్మెట్ ధరించాలని పెద్దపల్లి గ్రామ సర్పంచు శిరీష రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామములో స్కూల్‌లో నిర్వహించిన పోగ్రామ్ లో సర్పంచ్ శిరీష మాట్లాడుతు, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సెవించి డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతు డ్రైవింగ్ చేకూడదని, రోడ్ క్రాస్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ప్రధానోపాధ్యాయులు శిరీష,అంగన్వాడీటీచర్‌ప్రశాంతివిద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వేగవంతం



ట్రాన్స్ ఫార్మర్,విద్యుత్ లైన్ల పనులు పరిశీలిస్తున్న అధికారులు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : మక్తల్ పట్టణకేంద్రంలో మంత్రి డా.వాకిటి శ్రీహరి చొరవతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు జోరుగా సాగుతున్నాయి. బుధవారం రోజు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో పాటు11 కెవి విద్యుత్ లైన్ పనులను డిఈ గంగాధర్, ఏఈ రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ పనులు పూర్తి కావచ్చాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి సంబంధించి ఎడ్యుకేషన్ బ్లాక్‌లకు సంబంధించిన పనులు జోరుగా సాగుతున్నాయని, ఏడాది సమయంలోపు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గుంతలి రవి, మెగా కంపెనీ అధికారులు నిరంజన్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

అలివి వలలను నిషేధించాలి

● అలివి వలల తిరుగుబాటు వ్యతిరేక సంఘం నాయకులు భరత్ యాదవ్

జిల్లా మత్స్యశాఖ ఎడి నరసింహారావుకు వినతి పత్రం అందచేస్తున్న అమరగిరి భరత్ యాదవ్

కొల్లాపూర్,ఏప్రిల్ 15, ప్రభాతవార్త: కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో కృష్ణా నది పరి వాహక ప్రాంతంలో అలివి వలలను నిషేధించాలి అని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఎడి నరసింహారావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలివి వలల ద్వారా చాలా నష్టం జరుగుతుంది. అదేవిధంగా స్థానికంగా ఉన్నటువంటి వారికి ఉపాధి లేకుండా పోతుంది. చిన్న గుడ్డు పిల్లలను అలివి వలల ద్వారా మొత్తం నదిలో చేపపెరగకుండా చిన్నగా ఉన్నప్పుడే నాశనం అవుతున్నాయని అన్నారు. అలివి వలలతో అలంపూర్ నుంచి అమరగిరి వరకు... అమరగిరి నుంచి శ్రీశైలం వరకు ఉన్నటువంటి అలివి వలలను నిషేధించాలని నాగర్ కర్నూల్ జిల్లా శాఖ మత్స్యశాఖ అధికారిని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జిల్లా మత్స్యశాఖ ఎడి నరసింహారావు తొందర్లోనే సంబంధించిన వాళ్లపైన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. లేనియెడల జిల్లా మత్స్యశాఖ ఆఫీసు ముందు ధర్నాలు చేపడతామని అలివి వలల తిరుగుబాటు వ్యతిరేకసంఘం నాయకుడు అమరగిరిభరత్ యాదవ్ హెచ్చరించారు.కార్యక్రమంలో అలివి వలల తిరుగుబాటు వ్యతిరేక సంఘం నాయకుడు అమరగిరిభరత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంసద్ ఖేల్ మహోత్సవం

విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న దృశ్యం

నవాబ్‌పేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ఎన్మన్‌గండ్ల ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ కేల్ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ కార్యదర్శి గణేష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులు, యువత ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో విజేతలుగా క్రికెట్ విభాగంలో తీగలపల్లి గ్రామం,విజేతగ, రనర్స్‌గా కాకర్ల పహాడ్, వాలీబాల్ విభాగంలో మరికల్ విజేతగా రన్నర్స్ గా ఇప్పటూర్, కబడ్డీ విభాగంలో విజేతగా కాకర్ల పహాడ్ గ్రామం,రన్నర్స్‌గా మరికల్, కోకో రన్నింగ్ విభాగాల నుంచి విజేతలు నిలిచారు. క్రీడాకారుల నుండి ప్రతి విభాగంలో ప్రతిభ కలిగిన క్రీడాకా రులను మన నియోజకవర్గ సాయికి క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్మనగండ్ల సర్పంచ్ రంజిత్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసుల, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారీ, మండల బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత్, బిజెపి కార్యకర్తలు ఎన్మనగండ్ల ఆవులశేఖర్, వార్డ్ నెంబర్ సుధాకర్, ఇప్పటూరు వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్ కుమార్ వారి బృందం పెద్ద మొత్తంలో క్రీడాబి. మానులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతు పనులు

పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులు పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ అల్కూరి పావని

మక్తల్ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మున్సిపాలిటీలోని 16వ వార్డు బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి ఇతర వార్డులకు నీటిని పంపింగ్ చేసే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడగా వాటికి సంబంధించి మరమత్తు పనులను 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ 16 వార్డుకు సంబంధించినవే కాకుండా ఇతర వార్డులకు సైతం మంచినీటి సరఫరా జరిగే పైప్ లైన్లకు లీకేజీలు ఏర్పడితే బాధ్యతగా తీసుకొని మున్సిపాలిటీ సిబ్బందితో సమన్వయం చేసుకొని లీకేజీల మరమ్మతులు చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టామని అన్నారు. కాలనీలో సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటున్నామని 16 వార్డు ప్రజలకు అందరికీ ఈ విషయం తెలుసని అన్నారు. మంత్రి డా. వాకిటి శ్రీహరి చొరవతో 16 వార్డుకు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు

విద్యార్థులతో మాట్లాడుతున్న స్థానిక సర్పంచి పద్మ

అచ్చంపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : బల్మూరు మండలంలోని కొండనాగుల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం కొండనాగుల గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ నందు విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని స్థానిక సర్పంచి పద్మతో కలిసి పరిశీలించడం జరిగింది. అక్కడి పరిసరాలు పరిశుభ్రతపై ఆరా తీశారు. వంటగదిని పరిశీలించి పరిశుభ్రతపై వివరించారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని సంబంధిత అధికారులతో పాటు అక్కడే భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంప్రసాద్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి మధు మోహన్ పాల్గొన్నారు.

శాంతినగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 3వ రోజు ఆరైవ్ ఆలైవ్ ప్రోగ్రామ్

వడ్డేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : అరైవ్ "అలైవ్ అనేది కేవలం ఒక ప్రోగ్రామ్ మాత్రమే కాదు ఇది ప్రతి విద్యార్థి జీవితాన్ని రక్షించే ఒక బాధ్యత. ప్రతిరోజూ మనం స్కూల్ లేదా కాలేజీకి వెళ్లే సమయంలో రోడ్లపై ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల ప్రధాన కారణం నిర్లక్ష్యం అవగాహన లేకపోవడం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడమేనని శాంతినగర్ ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు మన దేశ భవిష్యత్తు అలాంటి విద్యార్థులు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే, మన సమాజం మరింత సురక్షితంగా మారుతుంది. ఒక చిన్న జాగ్రత్త మన జీవితాన్ని కాపాడగలదని, హెల్మెట్ లేకుండా బైక్‌పై వెళ్లడం, వేగంగా డ్రైవ్ చేయడం, మొబైల్.ఫోన్‌ఉపయోగించడం వంటి అలవాట్లు ప్రాణాలకు ప్రమాదకరం అన్నారు. ఆరైవ్"లైవ్ గ్రామ్ ద్వారా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల తీవ్రతను తెలియజేస్తారు. ప్రమాదం జరిగాక బాధపడటానికి బదులుగా ముందే జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఈ కార్యక్రమం మనకు గుర్తుచేస్తుందన్నారు.

రోడ్డు ప్రమాదాల ముఖ్య కారణాలు: అతివేగం (అతివేగం)ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం మొబైల్ ఫోన్ వినియోగం డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ / సీట్ బెల్ట్ వాడకపోవడం నిర్లక్ష్యంగా రోడ్డు దాటడం విద్యార్థుల కోసం భద్రత సూచనలు ఇచ్చారు. ఎప్పుడూ హెల్మెట్ ధరించండి (బైక్‌పై వెళ్తే)కారులో ప్రయాణిస్తే సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోండి,జీబ్రా క్రాసింగ్ దగ్గరే రోడ్డు దాటండి,ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించండి, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ వాడకండి, వేగంకంటే జీవితం ముఖ్యమని గుర్తుంచుకోండి శాంతినగర్ ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సరస్వతి, స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాంతినగర్ ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

■ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

చిన్న చింతకుంట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో నెల్లికొండి,పిఎసిఎస్‌ఆధ్వర్యంలో పర్దిపూర్, పల్లమర్రి, కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుసంక్షేమం కోసంప్రజా ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందన్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని ఆయన సూచించారు. రైతన్నలు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్‌ను పొందాలని ఎమ్మెల్యే సూచించారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మకై రైతులను ఇబ్బందుల గురి చేశారని విమర్శించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2350 మద్దతుధరను నిర్ణయించడం జరిగిందన్నారు. పరిధి పూర్ గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ గ్రామంలో 25 కెవి 8 ట్రాన్స్ ఫార్మర్‌లతో పాటు సిసి రోడ్లను, ప్రభుత్వ పాఠశాలలో మక్తల్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన స్కూలు షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. లో వోల్టేజ్ సమస్యను తీర్చినందుకుగాను ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ శివ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, డిసిఇ కృష్ణ, జిల్లా వ్యవసాయఅధికారి నారాయణరెడ్డి,తహసిల్దారు ఎల్లన్న,ఎంపీడీవో లక్ష్మీనర సింహులు, విండోచైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు సుకన్య, శివకుమార్, లక్ష్మి, ఏవోరాజేష్ ఖన్నా, ఏపిఎం నాగమణి, నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, పల్లమర్రి రాజేందర్ రెడ్డి, మక్తల్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్,కృష్ణ కుమార్‌రెడ్డి, పిఎసిఎస్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం పదేళ్లపాటు ఫామ్ హౌస్‌లకే పరిమితం : ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: గత ప్రభుత్వ హయాంలో పాలకులు పదేళ్లపాటు ఫామ్ హౌస్ లకే పరిమితమయ్యారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదోడి సొంతింటి కలను గాలికి వదిలేశారన్నారు. వర్షం వస్తే కురిసే పెంకుటింట్లో బిక్కు బిక్కు మంటూ ఎంతో మంది నిరుపేద కుటుంబాలు కాలం వెల్లదీశారు అన్నారు. కానీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని దేవరకద్ర ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన ప్రకారం మా దేవరకద్ర నియోజకవర్గంలో పేదవాడి సొంతింటి కల సహకారం చేశామన్నారు. నియోజకవర్గంలో 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు.ఒక పండుగ వాతావరణంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిజమైన అర్హులకే పథకాలు చేరేలా లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేస్తున్నామని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని గృహప్రవేశం పెట్టుకున్న పేదల ఇండ్లకు తాను స్వయంగా పోయినప్పుడు వారి మొహం పై కనిపిస్తున్న చిరునవ్వు ప్రజా ప్రభుత్వ విజయానికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యేగా తాను ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసుకుంటున్న వారికి సొంత ఖర్చులతో నూతన వస్త్రాలు పెట్టి సన్మానిస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

■ నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ ఫణీందర్‌రెడ్డి

శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్

నారాయణపేట, ఏప్రిల 15 ప్రభాతవార్త: నారాయణపేట మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం సమాజ అభివృద్ధికి కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి అన్నారు. జిల్లాలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి,మద్దూర్ మున్సిపాలిటీలకు చెందిన మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫార్మ్స్ కుట్టేందుకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 130 మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ శ్వేత సత్య యాదవ్ మాట్లాడుతూ మహిళలు పొందిన శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య మాట్లాడుతూ మహిళలు బ్యాంక్ లింకేజీ ద్వారా లభించే రుణాలను వినియోగించి చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. అదే విధంగా వైస్ చైర్పర్సన్ ఎన్. మంజుల మాట్లాడుతూ మహిళలు కేవలం కుట్టు మిషన్ శిక్షణతో మాత్రమే కాకుండా బ్యూటీ పార్లర్ వంటి ఇతర రంగాల్లో కూడా శిక్షణ పొంది తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి రాజేశ్వరి, శిక్షణ సంస్థ ఆర్గనైజర్ సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు సాయికుమారి, మున్సిపల్ మేనేజర్ అజీమ్, రాజు, జ్యోతి ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

◆ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

బిజినేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలనతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శాయన్ పల్లి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పేదల సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రజా ప్రభు త్వం దశలవారీగా ఇందిరమ్మ పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లను అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందరాదని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజల దగ్గరికి వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చామని ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిద్దెరాములు, వెంకట్‌స్వామి అమృత్ రెడ్డి తిరుపతయ్య, అవంతిశంకర్, చంద్రగౌడ్, నరేందర్‌గౌడ్, దస్తగిరి, గోవిందు శేఖర్ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

బిజినేపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ఆపదలో ఉన్న అభాగ్యుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆయా గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యానికి అవసరమయ్యే ఆర్థిక సహాయం కోసం పేద ప్రజలు తనను సంప్రదించాలని సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానం అని అందుకే, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందించే బాధ్యత అధికారులదే చెప్పారు. ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలనీ ఎలాంటి సమస్య వచ్చినా, మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటాను అని పేర్కొన్నారు.లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు,పిఎసిఎస్ మాజీచైర్మన్ వెంకట్‌స్వామి,మాజీ సర్పంచులు అమృత్‌రెడ్డి,తిరుపతయ్య,అవంతి శంకర్,వాల్యానాయక్ ,చంద్రగౌడ్ నరేందర్‌గౌడ్, నజీర్ పాషా, వినీత్ గౌడ్ ,రాము,రాగి మధుసూదన్‌రెడ్డి,మునీందర్, కృష్ణ,రాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై పవన్ కుమార్

కొల్లాపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "రోడ్డు భద్రత" కార్యక్రమంలో భాగంగా కొండూరు గ్రామంలో పెంట్లవెల్లి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన నిర్వహించగా మండల ఎస్సై పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతి వేగంతో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను చిదిమేస్తాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బైక్‌లకు నెంబర్ ప్లేట్లు ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలను నివారించేందుకు వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఉపయోగించుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాగ్రత్తగా వాహనం నడిపితేనే క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవడం" లక్ష్యం సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహేష్, వంశీ, గ్రామ ఉప సర్పంచ్ వడ్డెమాన్ రాముడు,వార్డు మెంబర్లు కావలి ఈశ్వరయ్య, దొబ్బలి వెంకటయ్య,రెడ్డి నరేష్, నాయకులు మీనిగ సత్తి, డీలర్ కుటుమయ్య పాల్గొన్నారు.

ఢిల్లీ సీఎం రేఖ గుప్త సమక్షంలో ఆర్యవైశ్య మహాసభ బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

బచ్చు రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఢిల్లీ సీఎం రేఖ గుప్త

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: తిరుమల తిరుపతిలో ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా వార్త దినపత్రిక స్టాఫర్ బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు ఢిల్లీ సీఎం రేఖ గుప్త సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ సీఎంను బచ్చు రామకృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఢిల్లీ సీఎం రేఖ గుప్త బచ్చు రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి ఆనంద్ కుమార్,టోల్ గేట్ నిర్వాహకులు శ్రీనివాస్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ అభివృద్ధి

- మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటీలోని 11వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో మంజూరైన సీసీ రోడ్ పనులను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ రామకృష్ణ, నాజీయా మక్బుల్, నాయకులు పాండు రంగారెడ్డి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

-కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటీలో ఉన్నటువంటి 24అంగన్వాడీ సెంటర్‌లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ ఛైర్మెన్ శానవాజ్ ఖాన్ తో కలిసి అంగన్ వాడీ సీడీపీఓ, ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్ వాడి టీచర్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్ వాడిలకు పక్కా భవనాలు, వాటిలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సుమారు 15 అంగన్వాడీలకు స్వంత భవనాలు లేవని వాటికీ మున్సిపల్ నుండి స్థలాలు కేటాయించి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.సీడీపీఓ,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీడీపీఓ,ఐసీడీఎస్‌సూపర్‌వైజర్లు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

న్యూఎరా బాలికల కళాశాల విద్యార్థినీ బైపిసి స్టేట్ మొదటి ర్యాంకర్‌కు కలెక్టర్ సన్మానం

కల్వకుర్తి, ఏప్రిల్15 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని న్యూఎరా బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని షగుఫ్తనాజ్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపిసి మొదటి సంవత్సరం విభాగంలో 440కి 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటింది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ స్టేట్ మొదటి ర్యాంకర్ షగుఫ్తనాజ్ మరియు హాజీరా ఉన్నీసా, సహస్రలను కలెక్టర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూ ల్ జిల్లా గర్వపడేలా చక్కటి ర్యాంకులు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ మస్న సత్యంను అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని చక్కటి ప్రతిభను చాటిన విద్యార్థుల్ని కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందంగౌడు, మహమ్మద్ షమీ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

దేవరకద్ర, ఏప్రిల్15 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం, గూరకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దాసరి చిన్నమ్మ, ఉషనప్ప ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎమ్మెల్యే ఆదేశానుసారం మండల అధికారి ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించామన్నారు. పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. అందుకుగాను వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుఈ చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరికి తాగునీరు అందుబాటులో ఉండాలని, ప్రజల ఆరోగ్యం సౌకర్యమే మా ప్రాధాన్యమని సర్పంచ్ దాసరి చిన్నమ్మ, ఉషన్నప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బలరాం, మిషన్ భగీరథ కీర్తి, డిఈ ,పంచాయతీ సెక్రెటరీజిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమనాథ్, ఉపాధ్యాయ బృందం,అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంపిడి , సర్పంచ్

సామాజిక సేవలకు లయన్స్ క్లబ్ చిరునామా

అన్నదాన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, వార్త పాత్రికేయ మిత్రులు

కల్వకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాలకు చిరునామాగా లయన్స్‌క్లబ్ కల్వకుర్తి పేరు గడించిందని పలువురు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ బచ్చు రామకృష్ణ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బస్టాండ్‌కు వచ్చిపోయే ప్రయాణికులు 400 మందికి భోజనాన్ని పంపిణీ చేశారు. దాతల సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాసాశేఖర్, మాజీ కోశాధికారి గోవిందు శ్రీనివాస్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దారమోని గణేష్, పాలకూర్ల రవిగౌడ్, మేకల శ్రీనివాస్, శివ జగదీశ్వర్, జూలూరు ప్రకాష్, డాక్టర్ వెంకటస్వామి, గుగ్గిల శంకర్, వార్త పాత్రికేయ మిత్రులు వెంకటేష్, రామకృష్ణ, రహీం, బాబా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ డిఆర్‌డిఓ కార్యాలయం డిపిఓ కార్యాలయం పిడి హౌసింగ్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి పెండెన్సీ ఎన్ఆర్ఈజీఎస్ ఆక్టివిటీస్ సెల్ఫ్ యాక్టివిటీస్ గ్రామపంచాయతీ లేఔట్లు పంచాయతీ కార్యదర్శుల డిఎస్ఆర్ నమోదు, ఇందిరమ్మ గృహాల నిర్మాణం, ఇంకా మొదలుకాని ఇందిరమ్మ గృహాలను వెంటనే నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. తనిఖీలలో డిఆర్డిఓ కార్యాలయ సిబ్బంది డిపిఓ కార్యాలయ సిబ్బంది ఇందిరమ్మ గృహాల సిబ్బంది పాల్గొన్నారు.

మే1 న ఉత్తమ యాజమాన్య శ్రమ శక్తి అవార్డుల ప్రదానం

18 వరకు దరఖాస్తుల స్వీకరణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్15 ప్రభాతవార్త: కార్మికుల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధిలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపు నిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1 (మే డే) సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో ప్రతిభావంతులకు ఉత్తమమేనేజ్ మెంట్అవార్డు శ్రమశక్తి అవార్డులను అందజేయనున్నట్లు ఉప కార్మిక కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు.
అవార్డుల విభాగాలు: పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని సాధించిన యజమానులకు ఉత్తమ యజమాని అవార్డు, అలాగే కార్మిక వర్గ అభ్యున్నతికి, వారి సేవలకు గుర్తింపుగా కార్మిక సంఘాల నాయకులకు, కార్మికులకు శ్రమ శక్తి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, గద్వాల్, వనపర్తి జిల్లాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని సూచించారు. పారిశ్రామిక యజమానులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అర్హత కలిగినవారు తమ దరఖాస్తులనుఏప్రిల్18లోపు సమర్పించాలని పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని ఉపకార్మిక కమిషనర్ కార్యాలయంలో స్వయంగా లేదా ఈమెయిల్ ద్వారా ఎంబిఎన్ఆర్‌డిసిఎల్25జి.మెయిల్.కామ్‌కు పంప వచ్చు అని తెలిపారు.

ఇంటర్‌లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థి విజయలక్ష్మికి సన్మానం

రాజాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : చిన్నప్పటినుండి విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, ఇందుకు నిదర్శనం రాజాపూర్‌మండలం ఇదిగానిపల్లి గ్రామపంచాయతీ నర్సింగ్ తండాకి చెందిన విజయలక్ష్మి అని నర్సింగ్ తండాకు చెందిన అరబిందో ఫార్మా కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ జటావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. గోపాల్ పేట ప్రభుత్వ గురుకుల కళాశాలలో విద్యనభ్యసించి బైపీసీలో 440 మార్కులకు గాను 437మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన విజయలక్ష్మిని శాలువాతో ఘనంగాసన్మానించారు. అనంతరం లక్ష్మణ్ తన సొంతంగా రూ.10వేలు ఆర్థిక సహాయంగా విజయలక్ష్మికి అందజేశారు. ముున్ముందు కూడా విద్యలో మంచి మార్కులు సాధించిన వారికి తనవంతు సహాయం అందిస్తానని లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉన్నారు.

ధైర్యంగా ఉండండి.. నేనున్నాను

బుచ్చిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్15 ప్రభాతవార్త: కౌకుంట్ల మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న బుచ్చిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుచ్చిరెడ్డి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన అధైర్య పడొద్దు, ధైర్యంగా ఉండండి, అంటూ వారికి ధైర్యం చెప్పారు. ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయం అందించేందుకు తాను ముందుంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు కేబీఆర్‌గౌడ్, మాజి ఎంపిటిసి కిష్టన్న, తుమ్మల శేఖర్‌రెడ్డి, శివకుమార్, కురవ రవి, నీలి శ్రీనివాసులు, రాజు, పుట్టపల్లి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా మండల స్థాయి సభ

దేవరకద్ర, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సభ నిర్వహించబడుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలపై చర్చించే అంశాలు రైతు భరోసా, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, సన్న వడ్లకు బోనస్, పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు సాధారణ నిధుల నుండి చేపట్టిన పనులు తదితర అంశాలు భవిష్యత్తులో చేపట్టబోయే కొత్త పథకాలు, తదితర అంశాలపై విస్తృత సమావేశం నిర్వహించబడును. కార్యక్రమానికి సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉదయం 10:30 గంటలకు తమ తమ శాఖ నివేదికలతో హాజరుకావాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు.

తాటిపర్తిలో రెండు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

-ఇద్దరు లబ్ధిదారులకు కొత్త దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భూత్పూర్, ఏప్రిల్15, ప్రభాతవార్త : భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇళ్లను బుధవారం దేదరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఈటె నాగమణి, శ్రీకాంత్‌లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించి వారికి ఎమ్మెల్యే నూతన వస్త్రాల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్‌తో పాటు సర్పంచిహబీబాఫసియొద్దిన్, ఉపసర్పంచి మద్ద రాఘవేందర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతి రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మాసగౌడ్(కప్పెట), మలిశెట్టి వెంకటేష్(కొత్తమొల్గర) ఇతర నాయకులు పాల్గొన్నారు.

అబార్షన్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

- మహిళలకు హెచ్‌పివి వ్యాక్సిన్‌లపై అవగాహన కల్పించాలి
- ఇందిరమ్మ ఇల్లు నమూనాను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: జిల్లాలో అబార్షన్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కేసు వెనుక ఉన్న కారణాలు, చోటుచేసుకునే ప్రాంతాలపై సమగ్ర పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గోపాలపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈడీడీ డెలివరీ రిజిస్టర్లను పరిశీలించి, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు అబార్షన్ల వివరాలపై విచారణ చేశారు. అబార్షన్ కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. అబార్షన్ ల కారణాలు, అవి ఎక్కడ జరుగుతున్నాయి అనే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మెరుగైన సేవల కోసం అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు ఫైల్ రూపంలో సమర్పించాలని అధికారులకు సూచించారు. మహిళలకు హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.
పోలికపాడులో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన: గోపాలపేట మండలం పొలికేపాడు గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇంది రమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లుల విడుదలకు సంబంధించిన విషయాన్ని తెలుసుకున్నారు. గ్రామంలో మంజూరైన 35 ఇళ్లలో 34 ఇళ్లు గ్రౌండింగ్ పూర్తి కాగా, 3 ఇళ్లు పూర్త య్యాయని అధికారులు వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు తదుపరి దశలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.
ఇందిరమ్మ నమూనా ఇల్లు పరిశీలన: తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ శైలి ఇతర వివరాలను తెలుసుకు న్నారు. హౌసింగ్ పీడీ మాట్లాడుతూ ఈ భవనం త్వరలో అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) కార్యాలయంగా ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో సెన్సస్ (జనగణన) ప్రక్రియపై అధికారులతో సమావేశమైన కలెక్టర్ వేగంగా హెచ్ఎల్‌బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్స్) గుర్తించి, డిమార్కేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ పీడీ విటోభా, సీపీఓ హరికృష్ణ, తహసీల్దార్ తిలక్, వైద్య అధికారులు ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఎస్ఓ సస్పెండ్

- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురిపై చర్యలు
- మహమ్మదాబాద్‌లోని గండీడ్ కెజిబివిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

కెజిబివి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మహమ్మదాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గండీడ్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పాఠశాల సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో సరైన పర్యవేక్షణ చేయకుండా ఉద్యోగ నిర్వహణలో నిర్లక్ష్యం వహించి నందుకు కెజిబివి ప్రత్యేక అధికారి డి.పావనిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. అలాగే సిఆర్‌టీ ఇంగ్లీష్ అధ్యాపకురాలైన శోభ విద్యార్థులకు పాఠాలు సరిగా చెప్పనందుకు షోకాజ్ నోటీసు జారీచేశారు. పాఠశాల నైట్ వాచ్‌మెన్ జైతున్ బేగం, తన భర్త ద్వారా నైట్ డ్యూటీ చేయిస్తు న్నందున సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాఠశాలలోని 7, 8, 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మీరు బాగా చదువుతున్నారా? టీచర్లు

కెజిబివి విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

పాఠాలు సరిగా బోధిస్తున్నారా? లేదా? పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అనే విషయాలను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ, హిమోగ్లోబిన్ శాతం ఎంత ఉన్నది, తరచుగా హీమోగ్లోబిన్ పరీక్షలు చేస్తున్నారా? అని అడిగితెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని డార్మెటరీ ని సందర్శించి పరిశీలించారు. డార్మెటరీలో ఫ్యాన్లు, లైట్లు సరిగా పనిచేయకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. వేసవిలో వేడి ఎక్కువగా ఉన్నందున డార్మెటరీలో, తరగతి గదులలో కచ్చితంగా ఫ్యాన్లు, లైట్లు ఉండేటట్టు చూసుకోవాలని, ఈ సందర్భంగా విద్యార్థులు వర్షాకాలంలో సీలింగ్ పైకప్పు నుండి తరచూ నీరు కారుతుందని కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించా లని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మరుగు దొడ్లు, వాటిలో నీటి వసతి సరిగా ఉన్నదా లేదా అనే విషయాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్టోర్ రూమును సందర్శించి స్టాక్ రికార్డును పరిశీలించారు. పప్పు, బియ్యం, నూనె, కూరగాయల స్టాక్ వివరాలుఎందుకు సరిగానిర్వహించడంలేదని అక్కడున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ముగ్గురిపై చర్యలు తీసుకుంటున్నానని కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించినచర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీ సందర్భంగాజిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్ గౌడ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులా.. కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లా..?

- అధికారులు బెదిరిస్తే భయపడేది లేదు
- బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు వేనేపల్లి గణేష్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు

వంగూరు, ఏప్రిల్15 ప్రభాతవార్త: వంగూరు మండలంలో వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు మండల ప్రజలను, వివిధ పార్టీల నాయకులను ఒకే దృష్టితో చూసి సమస్యలను పరిష్కరించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే పనిచేస్తూన్నా తీరును చూస్తే అధికారులా...కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లా...?అనే అనుమానం కలుగుతుందని బిఆర్ఎస్ వంగూరు మండల మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్‌రావు దుయ్యబట్టారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత మండలం వంగూరు కావడం మాకు ఎంతో సంతోషమవుతుంది కానీ క్రిందిస్థాయిలో అధికారులు ప్రవర్తించే ప్రవర్తనతో ముఖ్యమంత్రి పైనే ద్వేషం పెరిగేలా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి జిల్లాఉన్నతాధికారులు ఇసుకకు అనుమతులు ఇస్తే కొంత మంది అధికారులు రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా దందాకు తెరలేపి జేబులు నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, రాత్రి వేళల్లో అక్రమంగా నడుస్తున్న ఇసుక వాహనాలను అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకులపై బెదిరింపులు చేస్తూ భయభ్రాంతులకుగురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడుతూ అధికారులు బిఆర్ఎస్ నాయకులను బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులే అక్రమ రవాణా సహకరిస్తున్నరంటే మండలంలో అధికారుల పాలన ఏ విధంగా ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. వంగూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వంగూరు నుండి తరలించి మరో చోట నిర్మించాలనే ఆలోచనను మానుకొని ఇప్పుడున్న స్థలంలోనే నూతన భవనాలను నిర్మించాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. అభివృద్ధి అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిని అభివృద్ధి చేస్తే మండలమంతా అభివృద్ధి చేసినట్లు కాదని మండలాన్ని అభివృద్ధి పరిచి మండల ప్రజల మన్ననాలను పొందాలని ఆయన సూచించారు. గత కొద్ది రోజుల క్రితం రాత్రి వేళల్లో టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయాన్ని పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ కుమారుడు బిఆర్ఎస్ నాయకులు అంకు సురేందర్ తెలుసుకొని వాహనాలు ఆపడంతో ఆ వాహనాలను అడ్డుకోవాలని అధికారులు బెదిరింపులు చేశారని, ఇలాంటి బెదిరింపులు చేస్తే సహించేది లేదని అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు అధికారులు వత్తాసు పలికే అక్రమ దందాకు సహకరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శేఖర్‌కు అందించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కోట్ల నరేందర్ రావు, మంద రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ రామ్‌భీష్మ, ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, నాయకులు అంకు సురేందర్, పుల్లయ్య యాదవ్, ఎల్లాగౌడ్, అంజి, వగిళ్లనత్యం, రాజు, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, కృష్ణ, మురళి, సాయి, నిరంజన్, దామోదర్ పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణం కుటుంబానికి భరోసా

అయిజ ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణంతో కుటుంబానికి భరోసా అందించిన వారు అవుతారని స్థానిక ఎస్సై శ్రీనివాస రావు పేర్కొన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో అయిజ పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ మన కుటుంబాలకు ఒక హామీ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన దారులు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా నియమాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యంగా వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని ఎస్సై తెలిపారు. అలాగే వాహన సామర్థ్యానికి మించి ప్రయాణించడంవల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ. "సురక్షితంగా చేరుదాం. మన కుటుంబాలకు ఒక హామీ" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా పోలీస్ యంత్రాంగం కోరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల ఎంఈఓ, మండల ఎంపీడీవో, జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ సిబ్బంది, కృష్ణవేణి హై స్కూల్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, ఏబీవీపీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థుల ప్రతిభను అభినందించిన విప్ యెన్నం

మహబూబ్‌నగర్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త : మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన..ప్రతిభ జూనియర్ కాలేజ్.. విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కళాశాలకు చెందిన 35మంది విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం హాజరయ్యారు. వారిలో 468/470 మార్కులు సాధించిన 8మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. కాలేజ్‌లో 80 శాతం పాస్ పర్సంటేజ్ నమోదు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం అని, ప్రతి విద్యార్థి దాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఆగని ఇసుక దందా

(మొదటి పేజీ తరువాయి)

అవుతోంది. ఏడాదిన్నర క్రితం కప్పెట వాగు నుంచి అర్ధరాత్రి ఇసుక లోడ్ ట్రాక్టర్‌ను స్పీడ్‌గా తోలుతూ ఇసుకను భూత్పూర్ వైపు తరలిస్తుండగా, ఇసుకపై కూర్చున్న ఓ నిరుపేద అభాగ్యుడైన కూలి గోప్లాపూర్ వద్ద ట్రాక్టర్‌పై నుంచి ఎగిరిపడి ట్రాక్టర్ కింద నలిగి ప్రాణాలు కోల్పోయాడు. ఏడాది క్రితం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శివాలయం వద్ద రోడ్డుపై ట్రాక్టర్ నడిపే వ్యక్తి నిర్లక్ష్యంతో ట్రాక్టర్‌ను తోలుతూ ఇసుక ట్రాక్టర్ వ్యక్తిపై నుంచి వెళ్లగా సదరు వ్యక్తి ప్రాణాలు విడిచాడు. ఇక తాజాగా ఐదు రోజుల క్రితం రాత్రి వేళలో కరివెన నుంచి బిజినేపల్లికి ఇసుకను బెంజి వాహనంలో నింపుకుని ఇసుకను అక్రమంగా తరలిస్తూ బెంజి వాహన చోధకుడు అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాన్ని తోలి లూనా మోపెడ్‌పై బిజినేపల్లి మండలం వెల్గొండ నుంచి తన అత్తవారి ఊరు వెల్కిచర్ల వస్తుండగా వస్తున్న వెల్గొండ వాసి ఇబ్రహీం వెల్కిచర్లలో ఇసుక బెంజి వాహనం లూనా మోపెడ్‌ను ఢీకొట్టగా, ఇబ్రహీం బెంజి వాహనం టైర్ల కిందపడడంతో ఇబ్రహీం తలపగిలి నుజ్జునుజ్జుయి అక్కడికక్కడే మోపెడపై ఉన్న జహంగీర్ ప్రాణాలు విడిచినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ఇద్దరాడపిల్లలని తెలుస్తోంది. ఇవి కేవలం మచ్చుతునకలు మాత్రమే. అధికారులు, మీడియా ప్రతినిధుల నోటీస్‌కు రాని ఇసుక వాహనాల ప్రమాదాలు అనునిత్యం ఎక్కడో ఓ చోట జరుగుతునే ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనాసంబంధిత పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు మేల్కొని ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరమెంతైనా ఉందని, అక్రమ ఇసుక రవాణాను ఆపాలని, రాత్రిళ్లు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్న లైసెన్స్‌లు లేకుండా వాహనాలనునడిపే డ్రైవర్లు, సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ దందా, రవాణాకు పాల్పడే వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా చేస్తున్నారని, రూ.30 వేలకు పైగా బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు అధికంగా చేయాలన్నారు. గద్వాల జనరల్ ఆస్పత్రిలో జనరేటర్ల నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల స్థానాలతో పాటు, ఇతర వైద్య సిబ్బందినీ పూర్తి స్థాయిలో నియమించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున రోగులకు మంచి వైద్య సదుపాయాలు కల్పించినప్పుడే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉందనిఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, టీజీఎంఎస్ఐడిసి డిఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, కమిటీ సభ్యులు శ్రీధర్‌గౌడ్, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. తదనంతరం లబ్ధిదారులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, మాజీ సర్పంచ్ స్వప్న, వార్డ్ నెంబర్ కంసలి సునీత, పిఏసిఎస్ సీఈఓ శ్రీనివాస్, ఏవో శివకుమార్, ఎంపీడీవో శివప్రసాద్, తాహసిల్దార్ సుందర్‌రాజ్, స్పెషల్ ఆఫీసర్ బాలు, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కొండన్న, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, ప్రభు, లక్ష్మణ్, పుట్టపల్లి శేఖర్, కొండన్న, నాగరాజు, రైతులు, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

లెవెల్ సాండ్ కమిటీ సమావేశం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల వనరులు, ఇరిగేషన్, సర్వే, వ్యవ సాయ శాఖల అధికారులతో ఇసుక తరలింపు అంశంపై సమగ్రంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత శాఖలు సంయుక్తంగా పరిశీలన చేసి పారదర్శక నివేదికలు సమర్పించాలని సూచించారు. మాగనూరు మండలంలో 5, ఉట్కూర్‌లో 2, మక్తల్‌లో2, అలాగే ధన్వాడ, గోటూరు, కొత్తపల్లి, లింగాలచేడ్ ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి రవాణాకు ప్రతిపాదనలు అందినట్లు మైనింగ్ అధికారి వివరించారు. నిబంధనల ప్రకారం మాత్రమే అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది తహసీల్దార్ల పనితీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో భూగర్భ జలాల సంరక్షణపై నిర్వ హించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ కీలక సూచనలు చేశారు. జిల్లాలో భూగర్భ జలాలను పరిరక్షించడంఅత్యంత అవసరమని, నీటిని సృష్టించడం సాధ్యం కాకపోయినా సంరక్షించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణ, రీచార్జ్ నిర్మాణాల ఏర్పాటు, నీటి వినియోగంపై నియంత్రణ అవసరమని తెలిపారు. వ్యవసాయానికి భూగర్భ జలాలపై ఆధారాన్ని తగ్గించి, పరిమితంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. వాననీటిని భూమిలోకి ఇంకించే చర్యలను విస్తృతంగా చేపట్టాలని, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. అనంతరం నారాయణపేట జిల్లా భూగర్భ జల వనరులపై రూపొందించిన పుస్తకాన్ని కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్లు ఫణీంద్రరెడ్డి, శ్రీను, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రేపు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

కొత్త ప్రభుత్వ పథకాలపై అవగాహన : ఎంపీడీవో

నవాబుపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ రేపు ఎంపీపీ కార్యాలయంలో సమావేశం ఉంటుందని సమావేశానికి గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు హాజరుకావాలని సూచించారు. ప్రతి పథకం ప్రజలకు అర్థమయ్యేలా వివరించేలా కొత్త పథకాలు అమలులో అవగాహన వ్యవసాయ శాఖకు సంబంధించిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ పథకాలు, అలాగే ఆహార భద్రత కార్డులు, రేషన్ కార్డుల ద్వారా ఇంటింటికి సన్నబియ్యం పంపిణీ, చేయూత, మహాలక్ష్మి, గృహ జ్యోతి, మహిళాశక్తి, రుణాలు, ఉపాధి హామీ పనులు తదితర ప్రభుత్వ పథకాలపై పూర్తి సమాచారం అందించడం జరుగుతుందని అధికారుల సమక్షంలో ఆదేశించారు. మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలో అమలు కానున్న ప్రభుత్వ కొత్త పథకం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అకుటుంబాలకు వర్తిస్తుందనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ దంబ, జీవిత భీమా వంటి కొత్త పథకాల అమలు పై అవగాహన కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

వార్డు సభ్యుడు వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రామకృష్ణ

రాజాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త : రాజాపూర్ 12వ వార్డు సభ్యులు అనంతుల వెంకటేష్ జన్మదినం సందర్భంగా బుధవారం రాజాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.